కూరగాయల ధరలు..

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో.. (కిలోల్లో).. టమాటా రూ.27, నల్లవంకాయ 40, పొడుగు వంకాయ 28, బెండకాయ 28, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 48, క్యాప్సికమ్ 45, పచ్చకాకర 35, పందిరి బీర 35, క్యాబేజీ 19, క్యారెట్ 35, దొండ 28, గుండుబీన్స్ 70, గింజ చిక్కుడు 65, గోకరకాయ 33, కీర 19, దోసకాయ 15, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 34, ఆలుగడ్డ 40, చామగడ్డ 40, మొరంగడ్డ 40, కందగడ్డ 55, సొరకాయ 11, పొట్లకాయ 15, అరటికాయ 10, మునగకాయ 4-5, ముల్లంగి 5-6. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే తలసాని


కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ గాంధీనగర్ కాలనీలో నూతన కమ్యూనిటీహాల్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ కె. హేమలతతో కలిసి ప్రారంభించారు. అధికారంతో నిమిత్తం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి పి. రవికాంత్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో రాబోవు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీలకు ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. లేని పక్షంలో రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

లాలాపేట: బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 50 కోట్లు నిధులు కేటాయించడంపై బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన అధ్యక్షుడు రఘుకిరణాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ సంక్షేమానికి బ్రాహ్మణ పరిషత్ ద్వారా పథకాలను మరింత విస్తరించాలన్నారు. ఆదివారం లాలాపేటలోని శివాంజనేయ దేవాలయం ఆవరణలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘుకిరణాచార్యులు ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా రాజేశ్వర శర్మ, పతంజలి శర్మ, ముఖ్య ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శిగా అభిషేక్ శర్మ తదితరులు ఎన్నికయ్యారు.

మైనర్ బాలికపై లైంగికదాడి.. నిందితుడిపై పోక్సో కేసు

అమీర్‌పేట: మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన మేరకు.. సనత్‌నగర్ డివిజన్‌లో ఉండే 17 ఏళ్ల మైనర్ బాలికకు మియాపూర్‌కు చెందిన టికికాలర్ బి,రాజు (28)తో ఇన్‌స్టాగామ్‌లో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ తరుచూ ఫోన్లో మాట్లాడుకునేవారు. దీంతో బాలికకు మాయ మాటలు చెప్పి పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఇంటికి వెళ్లడంతో పాటు తన ఇంటికి కూడా తీసుకెళ్లేవాడు. బాలిక గర్భం దాల్చడంతో అబార్షన్ అయ్యేందుకు మాత్రలు కూడా వేశాడు. తల్లి ఆరా తీయడంతో విషయం చెప్పింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

అడ్డగుట్ట: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు.. అమ్ముగూడ రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో సుమారు 50-55 ఏళ్ల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు ఎక్కుతున్నాడు. ఈ క్రమంలో కాలుజారి ప్లాట్‌ఫాం, రైలు మధ్యలో ఇరుక్కుపోవడంతో రెండు కాళ్లు విరిగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు.

మరోఘటనలో....

పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మల్కాజిగిరి - లాలాగూడ రైల్వే స్టేషన్ల మార్గం మధ్యలోని పట్టాలపై ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ పట్టాలు దాటుతుంది. ప్రమాదవశాత్తు రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ముగ్గురు చైన్ స్నాచర్ల అరెస్ట్

రాంగోపాల్‌పేట్: సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేసి ద్విచక్రవాహనంతోపాటుపాటు ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన మేరకు.. ముషీరాబాద్‌కు చెందిన సత్యం కుమార్ జైస్వాల్ (19), ఈశ్వర్ జైస్వాల్ అలియాస్ ప్రమోద్‌కుమార్ జైస్వాల్(18), హరీష్(28)లు జల్సాల కోసం చోరీలు చేయాలని నిర్ణయించుకున్నారు. సత్యం కుమార్ తండ్రి యాక్టివా ద్విచక్రవాహనాన్ని తీసుకుని అర్ధరాత్రి వేళ తిరుగుతూ ఒంటరిగా ఉన్న వారి నుంచి సెల్‌ఫోన్ల స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం రెజిమెంటల్ బజార్‌లో వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు.

పండుగపూట నీటికి కటకట

రహమత్‌నగర్: పండుగపూట తమ నివాసాల్లోకి నీరు రాకపోవడంతో డబుల్ బెడ్‌రూం వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎస్పీఆర్‌హిల్స్‌లోని కమలానగర్ డబుల్‌బెడ్‌రూం వాసులకు గత నాలు గు రోజులుగా మంచినీరు రావడం లేదు. దీంతో చేసేదేమీ లేక కింద ఉన్న హౌజ్ నుంచి నీటికి భవనంలోని పై అంతస్తులకు మోసు కెళుతున్నారు. ప్రధానంగా వృద్ధులు, దివ్యాంగులు నీరు మోసుకెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

తొలిబోనం తీసుకెళ్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి


బేగంపేట కట్టమైసమ్మ ఆలయంలో బోనంతో ఆలయ చైర్మన్ చెక్కల సుభాష్‌ముదిరాజ్ కుటుంబసభ్యులు


బేగంపేట ప్రకాష్‌నగర్ భూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో


బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనరసింహ..



బోనాలు సమర్పించేందుకు ఆలయానికి వస్తున్న భక్తులు

'బోన' వైభవం..

అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు...


పూజలో పాల్గొన్న నివేదిత

జెక్‌కాలనీ లక్ష్మీనివాస్‌లో


సనత్‌నగర్: తెలంగాణ 'పల్లె' సంస్కృతి నగరంలో శోభిల్లింది. బోనాల పండుగ పురస్కరించుకుని అచ్చమైన తెలంగాణ సంప్రదాయం వెల్లివిరిసింది. సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలు ఆషాఢ మాసం నాలుగో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు సంప్రదాయ చీరకట్టులో బోనాల కుండను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఘటాల ఊరేగింపులో పిల్లలు, యువకులు, పెద్దలు అనే తారతమ్యం లేకుండా చిందేశారు. అమ్మవారి పరిసరాలు డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల నృత్యాలు....వెరసి బోనాల పండుగ ఆద్యంతం భక్తి ప్రపత్తులను ప్రజ్వలింపజేసింది. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు. రంగులతో అలంకరించి విద్యుద్దీపాల కాంతులను ప్రసరింపజేశారు. ఆలయాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం బోనాల ఉత్సవ, ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో గల అమ్మవారి ఆలయం, ఈఎస్ఐ సమీపంలోని నిజామాబాద్ నల్లపోచమ్మ ఆలయం, ఎస్ఆర్‌టీ కాలనీ నాగరాజరాజేశ్వరీ ఆలయం, జెక్‌కాలనీలోని పోచమ్మ ఆలయం, అమీర్‌పేట్‌లోని ధనలక్ష్మి సోనాబాయమ్మ, శివబాగ్‌కాలనీ సమీపంలోని లక్ష్మి దుర్గా సోనబాయమ్మ, హరిజన బస్తీలోని రక్తమైసమ్మ, సుందర్‌నగర్‌లోని పోచమ్మ, దుర్గాదేవి, బేగంపేట్ కట్టమైసమ్మ, ప్రకాష్‌నగర్ రామలింగేశ్వర ఆలయంలోని శ్రీభూలక్ష్మీ అమ్మవారిని భక్తులు దర్శించుకుని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుసుకోకుండా ఆలయాల వద్ద పోలీసు బందోబస్తు పటిష్టం చేశారు. బోనాల పండుగను ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

బంగారు బోనాన్ని సమర్పించిన ఆలయ ఛైర్మన్



సికింద్రాబాద్: మధుర నగర్ కాలనీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో అమ్మవారి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులు అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, వారిసిగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైదులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.


శ్రీనివాసనగర్ బండ మైసమ్మ ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్లు


సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ




కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకులు


బాలాంజనేయస్వామి ఆలయ ట్రస్టీ నాగులూరి సాయిబాబా

బోనం.. అంగరంగ వైభవం

ఘనంగా చిలకలగూడ కట్ట మైసమ్మ బోనాలజాతర

చిలకలగూడ: డప్పు చప్పుళ్లు, పోతురాజుల చిందులు, విచిత్ర వేషధారణలు, మహిళా భక్తుల బోనాలు, ఫలహారం బండ్ల ఊరేగింపు, యువకుల,చిన్నారుల కేరింతలు, అమ్మవారికి తొట్టెల సమర్పణతో చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ పట్టువస్త్రాలు సమర్పించారు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్‌లు పట్టువస్త్రాలతోపాటు పూలమాలలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిలకలగూడ కట్టమైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్


బల్కంపేట ఎల్లమ్మకు బోనం సమర్పించిన కోట నీలిమ


మాజీ కార్పొరేటర్ శేషుకుమారి.


కనకదుర్గ ఆలయంలో పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


బోనంతో తల్లీకూతుళ్లు..


తార్నాక హనుమాన్‌నగర్‌లో డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతశోభన్‌రెడ్డి.


లాలాపేటలో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి


బోనాల జాతరలో పాల్గొన్న బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ


ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్. శ్రీనివాస్ తదితరులు


కంటోన్మెంట్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేశ్



ఓయూలో ఉత్సాహంగా బోనాలు



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లోని లేడీస్ హాస్టల్ ఎదుట గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు బోనాలు సమర్పించారు. క్యాంపస్‌లోని బస్తీ వాసులతో పాటు చట్టుపట్టు ప్రాంతాల వారు పాల్గొన్నారు.



ముగిసిన శతరుద్ర సహిత శత చండీయాగము



లాలాపేట: లోక కల్యాణార్థం తార్నాకలోని నాగార్జుననగర్ కమ్యూనిటీహాల్ ఆవరణలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న శత రుద్ర సహిత శత చండీయాగము ఆదివారం ముగిసింది. చివరి రోజు గణపతి పూజ, మంటప ఆరాధనలు, చండీ పారాయణం, చండీ హోమం నిర్వహించారు. వేదాంత నర్సింహమూర్తి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు, మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల లెక్కలు తేలాల్సిందే

పంజగుట్ట: రాష్ట్రంలో కుల జనగణన చేసి బీసీల లెక్కలు తేల్చితేనే ఆర్థికం, రాజకీయం, సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పూర్ణచంద్రరావు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సంగెం సూర్యారావు, ఓర్సు కృష్ణయ్యల అధ్యక్షతన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల లెక్కలు తేల్చితేనే ఎంత మంది అగ్రకులాల వారు, ఎంతమంది బీసీలు ఉన్నారో ప్రజలకు తెలుస్తుందన్నారు. బీసీలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సంగెం సూర్యారావు మాట్లాడుతూ ప్రతీ నెల చివరి ఆదివారం బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూనే ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో కూడా సమ్మేళనాలు నిర్వహించి బీసీల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎం.శ్రీనివాస్, రాజలింగం, వినోద, పాతకోటి ఉమా, మహేందర్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూళ్లలో దోపిడీని అరికట్టండి

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ బస్తీల్లో ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలు, ఫీజుల దందాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఎండీ సలీం, జాఫర్, కె. యాదగిరి తదితరులు ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ డీఈఓ సామ్యూల్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో స్కూల్ యూనిఫాంలు, పుస్తకాలు విక్రయిస్తున్నారని, ఫిలింనగర్ 18 బస్తీల్లోని 10కి పైగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందాతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం ప్ర కారం పేదలకు ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీ ట్లు ఉచితంగా ఇవ్వాలని నిబంధన ఉండగా ఎక్కడా అమలు కావడం లేదని ఆరోపించారు. ఫిలింనగర్‌తో పాటు శ్రీకృష్ణానగర్, వెంకటగిరి, ఎన్‌బీటీనగర్ తదితర ప్రాంతాల్లో కూడా ప్రైవేటు పాఠశాలల దోపిడీ కొనసాగుతుందని, వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220378
9912220379